# 1907లో తీసుకొచ్చిన మొదటి రెవెన్యూ చట్టం?

**ప్రపంచంలో గ్రీస్ దేశంలో మొదట భూ సంస్కరణలు అమలయ్యాయి. భారత్‌లో స్వాతంత్ర్యం తర్వాత అమల్లోకి వచ్చాయి. కాగా ఆధునిక కాలంలో మొదటగా రష్యా దేశం 1920వ దశకంలో వీటిని అమలు చేసింది. భూ సంస్కరణల సామాజిక లక్ష్యం ప్రధాన న్యాయాన్ని సాధించడం. ఆ వివరాలు తెలుసుకుందాం.**

**1. తెలంగాణలో భూ సంస్కరణలు**

- భారత రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో భూ సంస్కరణలు అనే అంశం పొందుపరచబడింది. దేశంలో మొదటిసారి కేరళ రాష్ట్రంలో భూ సంస్కరణలు అమలు చేశారు.
- దేశంలో విజయవంతంగా భూ సంస్కరణలు చేపట్టిన రాష్ట్రాలు- పంజాబ్, హర్యానా, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్
- అధిక లోపాలతో గల భూ సంస్కరణల చట్టాలు చేసిన రాష్ట్రాలు- బీహార్, కర్ణాటక, ఒడిశా, రాజస్థాన్

**భూ సంస్కరణలు-రాజ్యాంగ సవరణలు**

1వ రాజ్యాంగ సవరణ : 1951
17వ రాజ్యాంగ సవరణ: 1964
28వ రాజ్యాంగ సవరణ: 1971
47వ రాజ్యాంగ సవరణ: 1984
66వ రాజ్యాంగ సవరణ: 1990
78వ రాజ్యాంగ సవరణ: 1995

**జమీందారీ విధానం**

- ఈ విధానం ప్రవేశపెట్టిన గవర్నర్ జనరల్- లార్డ్ కారన్‌వాలీస్. రూపకర్త- జాన్ షోర్. ఈ విధానాన్ని 1793లో అమలు చేశారు. మొదట బెంగాల్‌లో ప్రవేశపెట్టారు. ఈ విధానంలో రైతుకు, ప్రభుత్వానికి ప్రత్యక్ష సంబంధం ఉండదు.
- ఈ విధానంలో శిస్తు 20 నుంచి 40 సంవత్సరాల వరకు మారకుండా ఉండేది. భూమి శిస్తు వసూలు చేసే హక్కును వేలంపాట ద్వారా పొందినవారే జమీందారుగా గుర్తించబడేవారు. ఈ విధానం బెంగాల్, వారణాసి, ఉత్తర కర్ణాటక (కూర్గ్) మద్రాస్‌లో అమల్లో ఉండేది.

**రైత్వారీ విధానం**

- ఈ విధాన రూపకర్తలు రీడ్, మన్రో. రైతులు నేరుగా ప్రభుత్వానికి శిస్తు చెల్లిస్తారు. శిస్తు అధికంగా ఉండేది. బొంబాయి, అస్సాం, మద్రాస్ ప్రాంతాల్లో ఈ విధానం అమల్లో ఉండేది.
- 1796లో తమిళనాడులోని బారామల్ జిల్లాలో మొదటిసారి అమలు చేశారు. తెలంగాణలో కూడా దీన్ని ప్రవేశపెట్టారు. 1820లో మార్క్స్‌వెస్ట్ ఆఫ్ హేస్టింగ్స్ కాలంలో ఈ విధానం పూర్తి స్థాయిలో అమలు చేశారు.

**మహల్వారీ విధానం**

- దీన్ని అమలు పరిచిన గవర్నర్ జనరల్ లార్డ్ విలియం బెంటింక్. 1833లో అమలు చేశారు. ఈ విధానంలో భూమికి సంబంధించిన హక్కులు గ్రామం ఆధీనంలో ఉంటాయి. పంజాబ్, మధ్య భారతదేశం, ఆగ్రా ప్రాంతాల్లో ఈ విధానం అమలు చేశారు.
- దేశంలో స్వాతంత్ర్యం నాటికి వివిధ భూమి శిస్తు విధానాల కింద సేద్యం చేసిన భూమి శాతం.
  1. జమీందారీ విధానం : 19 శాతం
  2. రైత్వారీ విధానం : 52 శాతం
  3. మహల్వారీ విధానం : 29 శాతం

**తెలంగాణ ప్రాంత ఇనాముల రద్దు చట్టం-1955**

- హైదరాబాద్ వ్యవసాయ సంస్కరణల కమిటీ సూచనల మేరకు హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వం 1955లో ఇనాం భూములను రద్దు చేస్తూ బిల్లును రూపొందించింది.
- మత సంబంధమైన ఇనాములు, సేవల నిమిత్తం ఇచ్చిన ఇనాములను మినహాయించి మిగతా ఇనాంలు అన్నీ రద్దవుతాయని ఈ చట్టం స్పష్టం చేసింది.
- ఈ చట్టం కౌలుదార్లకు యాజమాన్యపు హక్కులు కల్పిస్తూ రక్షణ ఇచ్చింది.
- ఇనాందారు కుటుంబం కమతంగా నిర్ధారించిన భూమికి 4 1/2 రెట్ల భూమిని ఇనాందారు దగ్గర ఉంచి, మిగతా భూమి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవచ్చు.
- చట్టం నిర్ధారించిన భూమి కంటే ఇనాందారు వద్ద ఎక్కువ భూమి ఉండి, ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నప్పుడు అతనికి నష్టపరిహారం చెల్లించాలి.
- ప్రభుత్వానికి చెల్లించాల్సిన శిస్తుకు, అప్పటివరకు ఇనాందారు చెల్లిస్తున్న బాటకానికి మధ్య గల తేడాకు 25 రెట్లు పరిహారంగా నిర్ణయించడం జరిగింది.
- కౌలుదార్ల విషయంలోనూ కుటుంబ కమతానికి 4 1/2 రెట్ల భూమి కౌలుదారు సాగు చేసుకోవచ్చు.
- కౌలుదారు కుటుంబ కమతం నిర్ధారించేటప్పుడు అతనికి గల సొంత భూమిని పరిగణనలోకి తీసుకుంటారు.
- శాశ్వత, రక్షిత, అరక్షిత కౌలుదార్లకు కూడా ఈ చట్టం ద్వారా నష్ట పరిహారం చెల్లించారు. ఈ చట్టం 1967 వరకు అమలైంది.
- 1970 మార్చిలో హైకోర్టు ఈ చట్టాన్ని కొట్టివేస్తూ ఇనాంలు రద్దు చేస్తూ తీర్పునిచ్చింది.

**గమనిక:** 1985లో రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు ఆదేశాలు అనుసరించి ఇనాందార్లకు రూ.15.2 కోట్ల నష్ట పరిహారం చెల్లించి ఇనాం భూములను స్వాధీనపరచుకుంది. ఇనాం భూములు పొందిన రైతులకు స్పష్టమైన హక్కులు సంక్రమించలేదు. ఇనాం భూములు సాగు చేస్తున్న లబ్ధిదారులకు చట్టపరమైన హక్కులు లేకపోవడం వల్ల ఇది వ్యవసాయరంగ అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం పడింది.

- ఈ అంశాలను పరిశీలించిన కోనేరు రంగారావు కమిటీ 1973 వరకు ఇనాం భూమి స్వాధీనంలో ఉన్నవారి వివరాలు, సంబంధిత భూమి రికార్డుల పరిశీలన చేసి లబ్ధిదారులకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని కమిటీ తెలిపింది. అయినా అవి ఆశించిన స్థాయిలో అమలు కాలేదు.

**తెలంగాణలో కౌలు సంస్కరణలు**

- వ్యవసాయమే జీవన వృత్తిగల వ్యవసాయదారులు భూములపై యాజమాన్యపు హక్కులను, అనుభవపు హక్కులను కోల్పోయి కౌలుదారులుగా మారిపోయారు.
- కౌలు పరిమాణం అధికంగా ఉండేది. కౌలు భద్రత లేదు.
- కౌలుదారులు ప్రతి సంవత్సరం కౌలును పునరుద్ధరించుకోవాలన్నా (లేదా) కొత్తగా భూమిని



కౌలుకు పొందాలన్నా భూ యజమానులకు కానుకలు సమర్పించుకోవాలి.

- కౌలుదారులు ఎలాంటి వేతనాలు తీసుకోకుండా సేవలు చేయాలి. తెలంగాణలో 3 రకాల కౌలు విధానాలుండేవి. అవి:
  1. గల్లా మక్తా 2. బెతాయి 3. సర్ఫేఖాస్

1. **గల్లా మక్తా:** పండిన పంటతో సంబంధం లేకుండా నిర్దిష్ట పరిమాణంలో (లేదా) స్థిరమైన కౌలు చెల్లించడం.

**ఉదా:** ఎకరానికి ఐదు బస్తాలు (లేదా) ఆరు బస్తాలు.

2. **బెతాయి:** ఈ విధానంలో పండిన పంట ఆధారంగా కౌలును నిర్ణయిస్తారు. పండిన పంటలో నిర్దిష్ట భాగం 1/4 (లేదా) 1/5 వంతు కౌలుగా చెల్లించడం.
3. **సర్ఫేఖాస్:** ఈ విధానంలో కౌలును నగదు రూపంలో చెల్లించేవారు. ఒక ఎకరానికి రూ.20 (లేదా) 25 చెల్లించేవారు.

- హైదరాబాద్ రాష్ట్రంలో కౌలు విధానాలను సంస్కరించాలని నిర్ణయించి 1907లో తీసుకొచ్చిన మొదటి చట్టం- మల్ ఘుజరీ ల్యాండ్ రెవెన్యూ చట్టం.

**గమనిక:** ఇది మొదటి భూ సంస్కరణ చట్టం

- ఈ చట్టం ప్రకారం కౌలుదార్లకు కౌలు భద్రతను కల్పించారు. కౌలుదార్ల స్థితిగతులను పరిశీలించడానికి 1939లో నిజాం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ- ఎంఎస్ భరూచా కమిటీ. దీని ప్రకారం కౌలుదార్లను 2 రకాలుగా విభజించారు.
  1. షక్మీదార్ 2. ఆసామి షక్మీదార్

1. **షక్మీదార్:** షక్మీదార్ అంటే జిరాయితీ హక్కు దారులు (లేదా) రక్షిత కౌలుదారులు అని అర్థం. 12 సంవత్సరాల పాటు కౌలు చేసిన కౌలుదారులను షక్మీదారులుగా గుర్తించారు. ఈ కౌలుదారులు భూ యజమానికి కౌలు చెల్లిస్తున్నంత కాలం కౌలుదారులను కౌలు నుంచి తొలగించరు.
2. **ఆసామి షక్మీదార్:** జిరాయితీ హక్కులు లేని వారు. అరక్షిత కౌలుదారులు/తాత్కాలిక కౌలుదారులు. ఈ కౌలుదారులు 12 సంవత్సరాల కంటే తక్కువ కాలం సాగు చేస్తున్న కౌలుదారులు. ఈ కౌలుదారులను భూస్వామి కౌలు నుంచి ఎప్పుడైనా తొలగించవచ్చు.

**గమనిక:** ఎంఎస్ భరూచా కమిటీ సిఫారసుల మేరకు 1944లో ఆసామి షక్మీ చట్టాన్ని ప్రకటించారు.

**ఆసామి షక్మీ చట్టం-1944**

- ఈ చట్టం ప్రకారం ఆరు సంవత్సరాలు వరుసగా కౌలు చేసిన వారిని షక్మీదారు అని, ఆరు సంవత్సరాల కంటే తక్కువ కాలం కౌలు చేసిన కౌలుదారులను ఆసామి షక్మీదారులుగా గుర్తించారు.
- దీని ప్రకారం ఆరు సంవత్సరాలు వరుసగా కౌలు చేసిన ఆసామి షక్మీదారుడిని తొలగించే హక్కు భూస్వామికి ఉండదు.
- హైదరాబాద్‌లోని వ్యవసాయ సంస్కరణల కమిటీ ఇచ్చిన సూచనల మేరకు 1950, జూన్‌లో హైదరాబాద్ కౌలు చట్టం అమల్లోకి వచ్చింది.
- ఈ చట్టానికి సవరణలు చేస్తూ 1952లో హైదరాబాద్ తొలగింపుల నిలుపుదల ఆర్డినెన్స్ తీసుకొచ్చారు.

**హైదరాబాద్ కౌలు చట్టం-1950**

- హైదరాబాద్ వ్యవసాయ సంస్కరణల కమిటీ సిఫారసుల మేరకు 1950లో కౌలుదారులకు భద్రత కల్పించడానికి ఈ చట్టాన్ని ప్రకటించారు.
- మత సంబంధమైన, చారిటబుల్ ట్రస్ట్ ఇనాం భూములకు తప్ప మిగతా అన్ని భూములకు ఈ చట్టం వర్తిస్తుంది. ఈ చట్టం ప్రకారం కౌలు ఒప్పందం తప్పనిసరిగా లిఖితపూర్వకంగా ఉండాలి.
- 1933 నుంచి 1943 మధ్య కాలంలో వరుసగా ఆరు సంవత్సరాలు (లేదా) 1948 నుంచి ఆరు సంవత్సరాలు కౌలుదారులుగా ఉన్నవారిని రక్షిత కౌలుదారులుగా గుర్తించారు. వీరిని తొలగించడానికి వీలు లేదు.
- ఆరు సంవత్సరాల కంటే తక్కువ కాలం కౌలు చేసిన వారిని అరక్షిత కౌలుదారులుగా గుర్తించారు. వారిని ఎప్పుడైనా తొలగించవచ్చు.
- కౌలు పరిమాణానికి సంబంధించి భూమి యజమానికి, కౌలుదారుకు మధ్య అంగీకారం లేనట్లయితే ఎవరైనా న్యాయ స్థానాన్ని ఆశ్రయించవచ్చు.
- కౌలుదారు కౌలు భూమిని ఉప కౌలుకు ఇచ్చినా మొత్తంగా ఇతరులకు కౌలుకు ఇచ్చినా కౌలు ఒప్పందం రద్దవుతుంది.
- భూ యజమాని సొంతంగా సేద్యం చేయాలనుకున్న, కౌలుదారు భూమిని అన్యాక్రాంతం చేశాడని భావించినా న్యాయస్థానం నుంచి నెల ముందు నోటీసును జారీ చేసి కౌలు నుంచి తొలగించవచ్చు.
- కౌలుదారు కౌలు భూమిని ఏ సహకార సంఘంలో అయినా తనఖా పెట్టి రుణం పొందవచ్చు. ఈ చట్టంలోని లోపాలను ఆధారంగా చేసుకొని రక్షిత కౌలుదారులను బలవంతంగా కౌలు నుంచి తొలగించారు.
- తెలంగాణ ప్రాంతంలో కూడా పెద్ద ఎత్తున కౌలుదార్లను కౌలు నుంచి తొలగించారు. దీన్ని గమనించిన హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వం 1952లో Hyderabad Prevention of

## గ్రూప్స్, టెట్ ప్రత్యేకం
## ఎకానమీ

Aviction Ordinance (హైదరాబాద్ తొలగింపుల నిలుపుదల)ను ప్రకటించింది.

- దీన్నే హైదరాబాద్ కౌలు, వ్యవసాయ భూముల సవరణ బిల్లు 1953గా తీసుకొచ్చారు.

**భూకమతాల గరిష్ఠ పరిమితి చట్టం**

- కౌలుదారుల రక్షణ చట్టాల వైఫల్యం, భూస్వాముల వద్ద వేలాది ఎకరాల భూమిని, భూమిలేని వారికి ఇవ్వాలంటే గరిష్ఠ పరిమితి చట్టాలు తీసుకురాక తప్పలేదు.
- 1966లో ప్రణాళిక సంఘం, జాతీయ అభివృద్ధి మండళ్ల ఆధ్వర్యంలో భూ సంస్కరణల అమలు తీరు అధ్యయనానికి కమిటీ వేశారు.
- ఈ కమిటీ 1963 నాటికి 8.6 లక్షల ఎకరాలు సాగు చేస్తున్న 1.35 లక్షల మంది కౌలుదార్లకు ఎలాంటి రక్షణ లేదని, వేలాది ఎకరాలు భూస్వాముల చేతుల్లో ఉన్నాయని తెలిపింది.
- గత చట్టాలు ఇచ్చిన రక్షణలు కౌలుదార్లకు సక్రమంగా చేరలేదని 55 శాతం కౌలుదార్లకు రక్షణ కల్పించాలని అభిప్రాయపడింది.
- హైదరాబాద్ రాష్ట్రంలో కౌలు వ్యవసాయ ఖర్చులు (50 శాతం) తీసివేయగా రూ.800 నికర ఆదాయం ఇచ్చే కమతం కుటుంబ కమతం.
- 1958లో ఆంధ్రప్రదేశ్‌లోని వ్యవసాయ భూములపై పరిమితి విధించడానికి రాష్ట్ర అసెంబ్లీలో ఒక బిల్లును ప్రవేశపెట్టారు.

**భూ గరిష్ఠ పరిమితి చట్టం- 1961**

- 1961, జూన్ 1న ఈ బిల్లు చట్టంగా రూపొందింది.

**ముఖ్యాంశాలు**

- ఈ చట్టం ప్రకారం కుటుంబానికి ప్రాంతం, పంట, సాగునీటి వసతిని బట్టి కుటుంబ కమతం నిర్ణయించాయి. కుటుంబ కమతం అంటే కుటుంబానికి సంవత్సరం పొడవు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ కనీస అవసరాలకు కావాల్సిన ఆదాయాన్ని ఆర్జించడానికి గల భూ విస్తీర్ణం.
- భూమి శిస్తు పంట ఆధారంగా ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూమికి కొంత నష్ట పరిహారం చెల్లించాలి.
- ఒక వ్యక్తికి సంవత్సరానికి నికర ఆదాయం రూ.3,600 ఇచ్చే భూమిని గరిష్ఠ పరిమితిగా నిర్ణయించారు.
- ఈ చట్టం ప్రకారం మాగాణి భూమిని 5 రకాలు (A, B, C, D, E)గా మెట్ట భూమిని మూడు రకాలు (F, G, H) గా వర్గీకరించారు. ఈ చట్టం ప్రకారం భూమి గరిష్ఠ పరిమితి, కనిష్ఠ పరిమితికి నాలుగున్నర రెట్లుగా నిర్ణయించారు.

జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్

## విద్య, ఉద్యోగ సమాచారం

### సీడాక్‌లో...

సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సీడాక్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 91
- పోస్టులు: జాయింట్ డైరెక్టర్ ఫైనాన్స్, హెచ్‌ఆర్‌డీ ఆఫీసర్, అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, ఎగ్జిక్యూటివ్, టెక్నికల్ అసిస్టెంట్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూలై 14
- వెబ్‌సైట్: www.cdac.in

### ఇన్‌స్ట్రుమెంటేషన్ లిమిటెడ్‌లో...

ప్రభుత్వ సంస్థ ఇన్‌స్ట్రుమెంటేషన్ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 6
- పోస్టులు: ఏజీఎం, సీనియర్ మేనేజర్, అకౌంట్స్ ఆఫీసర్
- విభాగాలు: మెకానికల్, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్, క్వాలిటీ కంట్రోల్, డిజైన్ అండ్ ఇంజినీరింగ్
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: జూలై 5
- వెబ్‌సైట్: www.ilpgt.com

### సీసీఐలో..

న్యూఢిల్లీలోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) లిమిటెడ్‌లో ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 29
- పోస్టులు: ఇంజినీర్, ఆఫీసర్, అనలిస్ట్
- విభాగాలు: సివిల్, మెకానికల్, ప్రొడక్షన్, ఎలక్ట్రికల్, హెచ్‌ఆర్, రాజభాష
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: జూలై 12
- వెబ్‌సైట్: www.cciltd.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

- టెట్: సైకాలజీ, సోషల్ స్టడీస్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# దేశంలో మొదటి భూ ఉష్ణ ఉత్పత్తి బావిని ఎక్కడ తవ్వారు?

1. ఇటీవల మరణించిన కేవీ రబియా ఏ రంగంలో తన సేవలకు ప్రసిద్ధి చెందారు?
   1) సైన్స్ అండ్ టెక్నాలజీ
   2) సోషల్ వర్క్
   3) స్పోర్ట్స్ 4) లిటరేచర్
2. న్యూఢిల్లీలో జరిగిన 12వ గ్లోబల్ స్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ కాన్ఫరెన్స్ థీమ్ ఏమిటి?
   1) Exploring mars: The next frontier
   2) Innovation in space research
   3) Reaching new world: A space exploration Renaissance
   4) One Earth One Space
3. తదుపరి తరం మానవరహిత వ్యవస్థలను రూపొందించడానికి, తయారు చేయడానికి దేశ పారా డిఫెన్స్‌తో జాయింట్ వెంచర్‌లోకి ప్రవేశించిన ఇజ్రాయెల్ కంపెనీ ఏది?
   1) ఇజ్రాయెల్ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్
   2) ఎల్బిట్ సిస్టమ్
   3) బ్లూ బర్డ్స్ ఏరో సిస్టమ్
   4) హీవెన్ డ్రోన్స్
4. స్టార్ హెల్త్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డు చైర్‌పర్సన్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1) సందీప్ పటేల్
   2) రమేశ్ కృష్ణ 3) రాజీవ్ ఖేర్
   4) అనురాధ రావు
5. మంగళూరుకు చెందిన రియల్ ఎస్టేట్ కంపెనీ రోహన్ కార్పొరేషన్ కర్ణాటకకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఏ బాలీవుడ్ నటుడిని నియమించింది?
   1) హృతిక్ రోషన్
   2) షారుఖ్ ఖాన్
   3) అక్షయ్ కుమార్
   4) రణ్‌వీర్ సింగ్
6. ఉద్యోగుల భవిష్యత్తును సిద్ధం చేయడానికి ఎస్‌బీఐ ప్రారంభించిన అతిపెద్ద సిబ్బంది అనుబంధ కార్యక్రమం పేరు?
   1) Next leap 2) SBI Rise
   3) Samarth 4) Pragati
7. దేశంలో సౌర ఉత్పాదక వ్యాపారానికి మద్దతు ఇవ్వడానికి రెన్యువబుల్ ఎనర్జీలో యూకే ఆధారిత సంస్థ 100 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టింది?
   1) CDC group
   2) UK Export Finance
   3) Standard Chartered Ventures
   4) British International Investment
8. 2025, మే 5న ట్రేడర్స్ డే గా ప్రకటించిన రాష్ట్రం?
   1) తమిళనాడు 2) కర్ణాటక
   3) కేరళ 4) మహారాష్ట్ర
9. కళింగ సూపర్‌కప్ టైటిల్‌ను గెలుచుకున్న జట్టు ఏది?
   1) బెంగళూరు 2) గోవా
   3) జంషెడ్‌పూర్ 4) ఒడిశా
10. టాలిస్మాన్ సాబెర్ 2025 సైనిక విన్యాసాల్లో భారత్‌తో పాటు ఏయే దేశాలు పాల్గొంటాయి?
    1) బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ
    2) ఆస్ట్రేలియా, జపాన్, అమెరికా
    3) రష్యా, చైనా, బ్రెజిల్
    4) కెనడా, దక్షిణ కొరియా, ఇజ్రాయెల్
11. పారదర్శకత, పరీక్ష భద్రతను పెంపొందించే లక్ష్యంతో ఆధార్ ఆధారిత ముఖ ప్రామాణీకరణ కోసం యూఐడీఏఐ ఏ ప్రధాన పరీక్షను విజయవంతంగా నిర్వహించింది?
    1) JEE Advanced 2025
    2) UPSC Civil Services 2025
    3) NEET UG 2025
    4) CAT 2025
12. 2025లో భారత్ ఏ అంతర్జాతీయ కార్యక్రమంలో SVAMITVA పథకం, గ్రామ మంచిత్ర వేదికను ప్రదర్శిస్తుంది?
    1) యునైటెడ్ నేషన్స్ క్లైమేట్ సమ్మిట్ 2025
    2) జీ20 డిజిటల్ ల్యాండ్ ఫోరమ్ 2025
    3) వరల్డ్ బ్యాంక్ ల్యాండ్ కాన్ఫరెన్స్ 2025
    4) గ్లోబల్ రూరల్ మ్యాపింగ్ ఎక్స్‌పో 2025
13. నేషనల్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డెరెక్టర్‌గా ఎవరు నియమితులయ్యారు?
    1) ప్రకాశ్ మగ్దూమ్
    2) రాజేశ్ వర్మ
    3) రామ్‌చరణ్ కుమార్
    4) అరవింద్ కుమార్ గౌడ
14. జాతీయ ఐటీఐ అప్‌గ్రేడేషన్ పథకం, జాతీయ నైపుణ్య కేంద్రాల కోసం కేంద్రం ఆమోదించిన ఆర్థిక వ్యయం ఎంత?
    1) రూ. 50,000 కోట్లు
    2) రూ. 60,000 కోట్లు
    3) రూ. 70,000 కోట్లు
    4) రూ. 80,000 కోట్లు
15. సింగపూర్‌లో జరిగిన ఐఎండీఈఎక్స్ ఆసియా 2025లో పాల్గొన్న భారతీయ నావికాదళ నౌక ఏది?
    1) ఐఎన్ఎస్ విక్రమాదిత్య
    2) ఐఎన్ఎస్ కిల్టన్
    3) ఐఎన్ఎస్ కోల్‌కతా
    4) ఐఎన్ఎస్ చెన్నై

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 2 | 2. 3 | 3. 4 | 4. 3 |
| 5. 2 | 6. 1 | 7. 4 | 8. 1 |
| 9. 2 | 10. 2 | 11. 3 | 12. 3 |
| 13. 1 | 14. 2 | 15. 2 | |

## పోటీ పరీక్షల ప్రత్యేకం
## కరెంట్ అఫైర్స్

1. ప్రముఖ ద్వైవార్షిక సముద్ర, రక్షణ ప్రదర్శన IMDEX ASIA ఏ దేశంలో నిర్వహించారు?
   1) భారత్ 2) జపాన్
   3) సింగపూర్ 4) దక్షిణకొరియా
2. SCALP MISSILE దీర్ఘశ్రేణి గాలి నుంచి ప్రయోగించగల క్రూయిజ్ క్షిపణి దీన్ని సంయుక్తంగా అభివృద్ధి చేసిన దేశాలు ఏవి?
   1) భారత్, ఇజ్రాయెల్
   2) భారత్, బ్రిటన్
   3) భారత్, ఫ్రాన్స్
   4) బ్రిటన్, ఫ్రాన్స్
3. పులిట్జర్ బహుమతిని ఏ రంగాలకు ఇస్తారు?
   ఎ. జర్నలిజం బి. కథ-కవిత్వం
   సి. నాటకం డి. సంగీతం
   ఇ. సైన్స్ అండ్ టెక్నాలజీ
   1) ఎ 2) ఎ, సి, డి, ఇ
   3) బి, డి, ఇ 4) ఎ, బి, సి, డి
4. IXPE ఎక్స్-రే పోలారిమెట్రీ ఎక్స్‌ప్లోరర్ నాసా, ఏ ఇతర అంతరిక్ష సంస్థ ఉమ్మడి మిషన్?
   1) CNES (France)
   2) JAXA (Japan)
   3) Roscosmos (Russia)
   4) ASI (Italy)
5. నిర్మాణాత్మక, పారదర్శక, స్థిరమైన రీసైక్లింగ్ పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించడానికి దేశంలో ప్రత్యేకమైన నాన్ ఫెర్రస్ మెటల్ రీసైక్లింగ్ వెబ్‌సైట్, స్టాక్ హోల్డర్స్ పోర్టల్‌ను ఎవరు ప్రారంభించారు?
   1) సతీశ్ చంద్ర దూబే
   2) జీ కిషన్‌రెడ్డి
   3) నరేంద్ర మోదీ
   4) అమిత్ షా



6. పాస్‌పోర్ట్ హోల్డర్ల వ్యక్తిగత డేటాను రక్షించడానికి, భద్రతను పెంచడానికి భారత దేశ ఇ-పాస్‌పోర్ట్‌లో ఏ సాంకేతిక ఆవిష్కరణలను చేర్చారు?
   1) బయోమెట్రిక్ స్కానింగ్
   2) QR కోడ్స్
   3) RFID చిప్స్ అండ్ యాంటెనా
   4) డిజిటల్ సిగ్నేచర్
7. దేశంలో మొదటి భూ ఉష్ణ ఉత్పత్తి బావిని ఎక్కడ తవ్వారు?
   1) ఈటానగర్ 2) దిరంగ్
   3) గువాహటి 4) షిల్లాంగ్
8. కేరళ ప్రభుత్వం 'జ్యోతి' పథకాన్ని ప్రవేశపెట్టింది. దీని ప్రధాన లక్ష్యం ఏమిటి?
   1) To Provide jobs to Migrant workers
   2) To offer housing to Migrant Families
   3) To Enroll children of Migrant Workers in Educational Institutions
   4) To provide pensions to Elderly Migrants
9. వరల్డ్ జ్యూరిస్ట్ అసోసియేషన్ నుంచి మెడల్ ఆఫ్ ఆనర్ అందుకున్న తొలి భారతీయ న్యాయవాది ఎవరు?
   1) రాజీవ్ మెహతా
   2) అంజలి గోపాలన్
   3) భువన రిభు
   4) ప్రశాంత్ భూషణ్
10. ఐఐఎఫ్‌టీకి సంబంధించి ఆఫ్-క్యాంపస్ సెంటర్ స్థాపనకు కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ ఎక్కడ ఆమోదం తెలిపింది?
    1) ముంబయి 2) హైదరాబాద్
    3) బెంగళూరు 4) గిఫ్ట్ సిటీ
11. టెలికం సొల్యూషన్స్ ప్రపంచ ప్రధాతగా దేశాన్ని ప్రదర్శించడమే లక్ష్యంగా పెట్టుకున్న భారత్ టెలికం 22వ ఎడిషన్‌ను న్యూఢిల్లీలో ఎవరు ప్రారంభించారు?
    1) నరేంద్ర మోదీ
    2) అమిత్ షా
    3) జ్యోతిరాదిత్య సింధియా
    4) రవిశంకర్ ప్రసాద్
12. 2025, మే లో ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను పెంపొందించడానికి దేశంలో సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం కోసం ఏ దేశం నిబంధనలపై సంతకం చేసింది?
    1) చిలీ 2) బ్రెజిల్
    3) అర్జెంటీనా 4) పెరు
13. అంతర్జాతీయ ద్రవ్య నిధి బోర్డులో భారత్ తరపున ఎవరు నియమితులయ్యారు?
    1) రఘురాం రాజన్
    2) ఎన్‌కే సింగ్
    3) ప్రమేశ్వరన్ అయ్యర్
    4) కేవీ సుబ్రమణియన్
14. యెమెన్ నూతన ప్రధానమంత్రిగా ఎవరు ఎన్నికయ్యారు?
    1) అహ్మద్ అవద్ బిన్ ముబారక్
    2) రషద్ అలీ అలిమి
    3) సాలెం సాలేహ్ బిన్ బ్రెయిక్
    4) అబ్దుల్ మాలిక్ అల్ మెఖలాఫి
15. 2025లో ప్రపంచ ఆస్తమా దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహించారు?
    1) మే 2 2) మే 3
    3) మే 5 4) మే 6

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 3 | 2. 4 | 3. 4 | 4. 4 |
| 5. 2 | 6. 3 | 7. 2 | 8. 3 |
| 9. 3 | 10. 4 | 11. 3 | 12. 1 |
| 13. 3 | 14. 3 | 15. 4 | |

1. నార్కో టెర్రరిజాన్ని ఎదుర్కోవడానికి పంజాబ్ కేబినెట్ ఎన్ని యాంటీడ్రోన్ వ్యవస్థలను ఆమోదించింది?
   1) 6 2) 9 3) 3 4) 10
2. యూఎస్-యూకే నూతన వాణిజ్య ఒప్పందం ప్రకారం మే 8న యూకేలో తయారు చేసిన లక్ష వాహనాలపై తగ్గించిన కార్ల దిగుమతి సుంకం ఎంత?
   1) 5 శాతం 2) 10 శాతం
   3) 15 శాతం 4) 25 శాతం
3. రష్యా ఏ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మే 9న విక్టరీ డే పరేడ్‌ను నిర్వహించింది?
   1) 70 2) 75 3) 80 4) 85
4. భారత్‌లో ప్రతి సంవత్సరం మే 11న జాతీయ సాంకేతిక దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఇదే రోజున పోఖ్రాన్ అణు పరీక్ష ఏ సంవత్సరంలో నిర్వహించారు?
   1) 1996 2) 1998
   3) 1999 4) 2000
5. ఇండియా హాబిటాట్ సెంటర్‌లో భారత్ బోధ్ కేంద్రాన్ని ఎవరు ప్రారంభించారు?
   1) వీ శ్రీనివాస్
   2) మనోహర్ లాల్
   3) దేవేంద్ర ఫడ్నవీస్
   4) రామ్‌చరణ్ కుమార్ గౌడ
6. తపతి బేసిన్ మెగా రీచార్జ్ ప్రాజెక్ట్ ఏ రెండు రాష్ట్రాల మధ్య ఉమ్మడి చొరవ?
   1) మధ్యప్రదేశ్, గుజరాత్
   2) మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్
   3) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర
   4) మహారాష్ట్ర, రాజస్థాన్
7. పాకల్ దుల్ జలవిద్యుత్ ప్రాజెక్టు ఉన్న మరుసుదార్ నది ఏ నదికి ఉపనది?
   1) చీనాబ్ 2) జీలం
   3) యమునా 4) గంగా
8. బ్రహ్మోస్ ఏరో స్పేస్ ఇంటిగ్రేషన్ అండ్ టెస్టింగ్ ఫెసిలిటీని రాజ్‌నాథ్ సింగ్ వర్చువల్‌గా ఎక్కడ ప్రారంభించారు?
   1) చండీగఢ్ 2) చెన్నై
   3) హైదరాబాద్ 4) లక్నో
9. ప్రపంచ లూపస్ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
   1) మే 10 2) మే 5
   3) మే 6 4) మే 9
10. సీనియర్ కళాకారులకు నెలవారీ ఆర్థిక సాయాన్ని అందించడానికి హర్యానా ప్రభుత్వం ప్రారంభించిన పథకం పేరు?
    1) కళాకార్ కల్యాణ్ యోజన
    2) హర్యానా కళా సమ్మాన్ స్కీమ్
    3) పండిట్ లక్ష్మీ చంద్ కళాకార్ సామాజిక్ సమ్మాన్ యోజన
    4) సంస్కృతి సురక్షా యోజన
11. ప్రపంచ బ్యాంకు ల్యాండ్ కాన్ఫరెన్స్ 2025లో సాంకేతికత ఆధారిత గ్రామీణ పాలనకు నమూనాగా ఏ చొరవను హైలెట్ చేశారు?
    1) డిజిటల్ ఇండియా స్కీమ్
    2) SVAMITVA స్కీమ్
    3) మేక్ ఇన్ ఇండియా
    4) స్కిల్ ఇండియా మిషన్

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 2 | 2. 2 | 3. 3 | 4. 2 |
| 5. 2 | 6. 3 | 7. 1 | 8. 4 |
| 9. 1 | 10. 3 | 11. 2 | |

సత్యనారాయణ
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639

